

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని విక్కిరాలపేట, కొండి కందుకూరు గ్రామాల్లో పోలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రాము మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులకు కావాల్సిన శనగ విత్తనాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. విక్కిరాల పేట, ఉప సర్పంచ్ వై.మధు బాబు నరిశెట్టి వారి పాలెం గ్రామ సర్పంచ్ ముప్పాళ్ళ శ్రీనివాస రావు రెండు గ్రామాల వ్యవసాయ సహాయకురాలు డి . రోషిణి , కె.చంద్రిక ఉన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి రాము

సామాన్యులకు ఇక 'బంగారం' కలే..!

సామాన్యులకు బంగారం ఇక కలగానే మిగిలేలా కనిపిస్తోంది. రోజు రోజుకు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. యుద్ధం, అమెరికా ఎన్నికల నేపథ్యంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతోందని తెలుస్తోంది. కేవలం వారం రోజుల్లోనే వెండి కేజీపై రూ.10 వేలు పెరిగింది. బంగారం 10 గ్రాములపై రూ.2,850 పెరిగింది. బుధవారం నెల్లూరు మార్కెట్‌లో 10 గ్రాముల (ముడి) బంగారం ధర రూ.80,750 పలికింది. ఒక్క కేజీ వెండి ధర లక్షా మూడు వేలు పలికింది. ఒక్కసారిగా బంగారం, వెండి ధరలు భారీగా పెరిగిపోవడంతో సామాన్యులను కంటిమీద కునుకుపట్టడం లేదు. పెళ్లిళ్లు సీజన్ ప్రారంభం కానుంది. ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రుల గండెల్లో బంగారం ధరలు వణుకుపుట్టిస్తోన్నాయి.

- పసిడి పరుగులు..
- 10 గ్రాములు రూ.80.750
- వెండి కేజీ రూ. 1.04 లక్షలు
- పెళ్లిళ్ల వేళ తల్లిదండ్రులు దిగాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

బంగారం ఒకప్పుడు హోదాకు చిహ్నంగా ఉండేది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ శుభకార్యాలు జరిగినా బంగారం తళుక్కుమనేది. ఇది వారి గౌరవం సూచకంగా భావించేవారు. కాల క్రమంలో పెద్ద కుటుంబాలతోపాటు, మధ్యతరగతి, సామాన్య ప్రజలు బంగారానికి ఆకర్షితులయ్యారు. ఒకప్పుడు నగరంలో అక్కడక్కడా బంగారు తయారీదారులు, చిన్న చిన్న షాపులు మాత్రమే ఉండేవి. ఇటీవల కాలంలో పెద్ద పెద్ద షోరూమ్‌లు జిల్లా వ్యాపితంగా వెలిశాయి. కళ్యాణ్ జ్యూవెలరీ, లలితా జ్యూవెలరీ, మల్‌బార్ గోల్డ్, జోయలుక్కాస్, తనిష్కా వంటి అగ్రశేణి షోరూములు వచ్చాయి. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో కొందరు రోల్‌గోల్డ్ ఎక్కువ వాడుతున్నారు. అవసరం వచ్చినప్పుడు కుదువపెట్టుకోడానికి, పెళ్లిళ్ల, ఇతర శుభాకార్యాలయాలకు బంగారం ఒక్క నిత్యావసర వస్తువుగా మారిపోయింది. పెళ్లికూతురు వైపు నుంచి భారీగా బంగారం కానుకలు ఇవ్వాలనే డిమాండ్ రావడంతో తల్లిదండ్రులు అప్పులు చేసి, బంగారం కొనుగోలు చేసే పరిస్థితులుండేవి. బంగారం, వెండి వస్తువులు కానుకలుగా ఇవ్వాల్సిందే. ఇందులో ఎలాంటి రాజీలేదు. ఇందులో పెద్ద కుటుంబాలు, మధ్యతరగతి, సామాన్య కుటుంబాలు తేడా లేదు. ఎవరి స్థాయిలో వారు బంగారం వినియోగించాల్సి వస్తుంది. మనిషిని బంగారం ఆర్థికంగా దెబ్బతీస్తుంది. అవసరాలకు ఉపయోగపడినప్పటికీ, ప్రస్తుతం ప్రజలు బంగారం కొనుగోలు చేయాలంటే భయపడిపోతున్నారు. ప్రపంచ వ్యాపితంగా

యుద్ధాలు, అమెరికాలో జరుగుతోన్న ఎన్నికలు నేపథ్యంలో బంగారం ధరలు మరింత ప్రియంగా మారాయని వ్యాపారులు చెబుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే 10 గ్రాములు బంగారం లక్ష రూపాయలు చేరినా ఆశ్చర్యం లేదంటున్నారు. బంగారం చేతిలో ఉన్నవారు ధరలు చూసి ఆనంద పడుతున్నారు. కొనుగోలు చేయాల్సిన వారు ఆందోళన చెందుతున్నారు.

పది గ్రాముల బంగారం రూ. 80,750

బంగారం ధరలు భారీగా పెరిగాయి. బుధవారం మార్కెట్‌లో పది గ్రాముల బంగారం బిస్కెట్ రూ 80.750 వరకు ఉంది. బంగారం ఒక్క గ్రాము రూ.7560, సవర రూ.60.480 వరకు ఉంది. వెండి ఒక గ్రాము రూ.104 ఉండగా, ఒక కేజీ రూ.1.04 లక్షల వరకు ఉంది. ఇది మరింత పెరుగుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం మళ్లీ పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుంది. ఇప్పుడు బంగారం, వెండి కోనుగోలు చేయాల్సిన వారు భయాందోళనలకు గురవుతున్నారు.

దొంగల బెడద..!

బంగారం, వెండి ధరలు పెరిగిన ప్రతి సందర్భంలోనూ దొంగల బెడదతో మహిళలు ఆందోళన చెందుతున్నారు. మెడలో ఉన్నది నకిలీనా, ఒరిజనల్‌నా అనే విషయం పక్కన పెడితే మహిళ మెడలో గొలుసులతో కనిపిస్తే దోపిడీ దొంగలు రెచ్చిపోతున్నారు. ఇటీవల వరుసగా జిల్లాలో దొంగతనాలు పెరుగుతున్నాయి. మహిళలు కొందరు సరుడు, ఇతర బంగార వస్తువులు ధరించి బయటకు వస్తున్నారు. కనీసం మూడు సవర్ల దండ దొరికితే దొంగలకు పండగే. ఒక్క దండ దొరికితే రూ. రెండు లక్షల చేతిలో ఉన్నట్లే అందుకే ఎక్కువ మంది నకిలీ బంగారం వాడుతున్నారు. ఇటీవల నగరంలోని భక్తవత్సల నగర్ ప్రాంతంలో వారం రోజులు రిక్కి నిర్వహించిన ఓ వ్యక్తి మహిళ మెడలో సరుడు దొంగతనం చేశారు. షాపులో అమ్మడానికి వెళ్లగా అది నకిలీ బంగారంగా తేలింది. మళ్లీ వచ్చిన దొంగ తనను మోసం చేశావంటూ దాడి చేశారు. ఇలాంటి సంఘటనలు చూసి మహిళలు ఆందోళన చెందుతున్నారు.

జనావాసాల మధ్య మద్యం షాపుల ఏర్పాటుపై

మహిళా సంఘాలు ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రాభివృద్ధి పేరుతో టిడిపి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం పాలసీ ప్రజల జీవితాలను నాశనం చేస్తుందని, తక్షణమే జనవాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో మద్యం షాపుల ఎదట నిరసనలు, ధర్నాలు చేశారు. వెంకటేశ్వరపురం ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణం అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలని ఐద్వా సంఘం ఆధ్వర్యంలో మహిళలు నిరసన చేపట్టారు. 5వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ ప్రాంతంలో జనవాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేసేందుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని గడిచిన ఆరో రోజులుగా నిరసన తెలుపుతున్నారు. మెడికోవర్ వైద్యశాల సెంటర్‌లో మద్యం దుకాణం ఏర్పాటు చేసుకొనేందుకు ఇచ్చిన అనుమతి రద్దు చేయాలని స్థానిక మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. నగరంలోని ఐదవ డివిజన్ శ్రీనివాస్ నగర్ నందు మద్యం షాపు పెట్టడాన్ని స్థానిక కుటుంబాలు గత ఆరు రోజులుగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. మహిళలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి నగర కార్యదర్శి కే పద్మ నగర అధ్యక్షురాలు ఎన్ వి సుబ్బమ్మలు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ శ్రీనివాస నగర్ ప్రాంతంలో మద్యం షాపులను జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం సరికాదన్నారు. బోడి గాడి తోట, అటువైపు మైపాడు గేటు సెంటర్ వద్ద ఇప్పటికే మద్యం బార్లు ఉన్నాయన్నారు. మళ్లీ ఇళ్ల మధ్య షాపును పెట్టడం పట్ల స్థానిక ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ సమస్యపై 2వ నగర పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌కు సైతం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు షేక్ రేహును మా, సిపిఎం పార్టీ నాయకులు ఏం చిరంజీవి కె ఏమిఏలు బి రాంబాబు స్థానిక మహిళలు ప్రజలు పాల్గొన్నారు

5వ డివిజన్‌లో..

53వ డివిజన్‌లో..

ఐద్వా 53వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నూతన మద్యం పాలసీలో భాగంగా వెంకటేశ్వరపురం విజయ పాల డైరీ పక్కనే బ్రాందీ షాపు ఏర్పాటును నిరసిస్తూ స్థానిక మహిళలతో కలిసి బుధవారం నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం బ్రాందీ షాపు షాపు ఎదుట ధర్నా చేపట్టారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్.మస్తాన్ బి, నగర కార్యదర్శి కత్తి పద్మ మాట్లాడారు. నూతన మద్యం పాలసీ పేరుతో మద్యాన్ని ఏరులై పారించి మహిళల మానప్రాణాలను హరించేందుకు ప్రభుత్వం సిద్ధపడడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి శివ కుమారి, నగర అధ్యక్షురాలు ఎన్ వి సుబ్బమ్మ, నగర నాయకులు ఆదిలక్ష్మి,భాగ్యమ్మ,కొండమ్మ, మంజుల, షాహిన్, భార్గవి, లక్ష్మి,షకీలా, మహమ్మదా, ధనమ్మ, ఖాదరమ్మ, విజయలక్ష్మి, నాగేశ్వరమ్మ, తిరుపతమ్మ,సల్మా,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. దుకాణానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహిళల ఆందోళన చేపట్టారు.

వెంకటేశ్వరపురం సెంటర్‌లో..

మెడికవర్ సెంటర్‌లో..

సబ్ కలెక్టర్ క్షేత్ర పర్యటన

స్థల సమస్య పరిష్కారానికి సూచనలు

ప్రజాశక్తి-గుడ్లూరు : కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలోని బసిరెడ్డి పాలెం లో ఉన్న ఉన్నత పాఠశాల పక్కనే ఉన్న రహదారి విష యంలో ఇరు గ్రూపుల మధ్య వాదోప వాదాలు చెలరేగడంతో ఈ సమస్య పరిష్కరించడంలో ఎంతవరకు వచ్చిందో విచారించేందుకు రెవెన్యూ అధికారులు తహశీల్దార్‌తో స్వర్ణతో సబ్ కలెక్టర్ చర్చించారు. ఉన్నత పాఠశాల నిర్మించేందుకు హోదా స్థలాన్ని ఉచితంగా ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారు విరాళంగా ఇచ్చిన స్థలంలో రైతులు పొలానికి పోయే రహదారి ఉందని, గ్రామానికి చెందిన పలువురు రైతులు రెవెన్యూ అధి కారులకు రైతులు ఫిర్యాదు చేశారు. స్థలం విరాళంగా ఇచ్చిన దాత రహదారి స్థలం తన స్థలంలోనే ఉందని, వాదనకే దిగడంతో ఇది వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు సబ్ కలెక్టర్ ఇరువర్గాలతో చర్చించి రహదారిని సందర్శించారు ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు, సర్వేయర్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శ్రీ పూజ

మాట్లాడుతున్న సిఐ వెంకటేశ్వరరావు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కందుకూరు : సైబర్ నేరాల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. కందుకూరు మండలం కోవూరులో బుధవారం గ్రామస్తులకు సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ వెంకటేశ్వరరావు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మీకు బహుమతులు వచ్చాయి సెల్ఫోన్లో ఓటీపీలు చెప్పమని, వాట్సాప్ లో తెలియని లింకులు క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని అన్నారు. మైనర్లకు బైక్లు ఇవ్వద్దని, యువత మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాల భారిన పడొద్దన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువు పైనే శ్రద్ధ చూపించి ఉన్నత స్థాయికి ఎదగాలని యువతకు సూచనలు సలహాలు అందించారు. గ్రామంలో అనుమానితుల సంచరిస్తే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని అన్నారు. పిల్లలు ఏమి చేస్తున్నారు అని తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని, అదేవిధంగా పిల్లలు తల్లిదండ్రులు చెప్పిన మాట ప్రకారం నడుచుకొని మంచి పేరు తెచ్చుకోవాలని యువతను కోరారు. గ్రామాల్లో ఆస్తి తగాదాలు ఏమైనా ఉంటే అవి చట్టపరంగా పరిష్కరించుకోవాలే తప్ప అనవసరమైన గొడవలు పడవద్దు అని సూచించారు. గ్రామస్తులకు చట్టపరమైన ఏ అవసరమొచ్చినా పోలీసు వారిని సంప్రదించవచ్చునని సీఐ వెంకటేశ్వరరావు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎస్ఐ మహేంద్ర నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు : స్మార్ట్ మీటర్ల వినియోగానికి వినియోగదారుల సిద్ధంగా ఉండాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ పిలుపునిచ్చారు.క్షేత్రస్థాయిలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు చార్జీల వసూళ్లపై దష్టి సారిం చాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. బుధవారం కోటమిట్ట ప్రాంతంలోని విద్యుత్తు రెవెన్యూ కార్యాలయంలో టౌన్ డివిజన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదేశించారు, బకాయిలు చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ పి.మురళి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ టౌన్ నెల్లూరు ఎం శ్రీధర్ పాల్గొన్నారు.

25,26 తేదీల్లో

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుల పర్యటన

ప్రజాశక్తి -నెల్లూరు : రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి. పద్మావతి 25, 26 తేదీల్లో జిల్లాలో పర్యటిస్తున్నట్లుగా కలెక్టర్ ఆనంద్ ఓ ప్రకటనలో తెలిపారు. పిల్లలతో డ్రగ్స్ అక్రమ రవాణాను నిరోధించడం గురించి జిల్లాలో అమలవుతున్న విధానాలను వారు పరిశీలిస్తారని తెలిపారు.

నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతం

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపి ప్రభుత్వ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా, ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం రెండు ప్యానల్స్ మధ్య నువ్వా.. నేనా అంటూ చివరి వరకు పోటా పోటీగా సాగాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది 200 మందికి పైగా ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు రాయితీ

అపోలో వైద్యుల వెల్లడి

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో అతి తక్కువ ఫీజులతోనే రొమ్ము కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామని, డిసెంబర్ 31వ తేదీ వరకూ ఈ ప్రత్యేక రాయితీ అమల్లో ఉంటుందని హాస్పిటల్ యాజమాన్యం తెలియజేసింది. బుధవారం అపోలో వైద్యశాలలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో అపోలో హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, అంకాలజీ సర్జన్ డాక్టర్ బి. మనోభిరామ్, అంకాలజీ ఫిజీషియన్ డాక్టర్ సి. హరిత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అక్టోబర్ మాసాన్ని ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా జరుపుకుంటారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అపోలో హాస్పిటల్ లో అతి తక్కువ ఫీజులతోనే రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. 45 ఏళ్ల వయస్సు కన్నా తక్కువ ఉన్న మహిళలకు 1499 రూపాయల విలువజేసే బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను కేవలం 499 రూపాయలకే నిర్వహి స్తున్నామన్నారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు తదిరులు ఉన్నారు.

మాట్లాడుతున్న అపోలో వైద్యులు

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కందుకూరు :

తపాలా శాఖలోని పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు పోస్టాఫీస్ హెడ్ పోస్ట్ మాస్టర్ ఎ కె గురవయ్య సూచించారు. బుధవారం కందుకూరు పోస్టాఫీస్ సెంటర్‌లోని హెడ్ పోస్ట్ కార్యా లయంలో పోస్టల్ పథకాలపై డాక్ చౌపాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ప్రయివేటు కంపెనీలకు ధీటుగా ఇంకా మెరుగైన సౌకర్యాలతో అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని పోస్టల్ శాఖ ముందంజలో ఉందన్నారు.

తపాలా శాఖలోని ఫిక్స్ డ్ డిపాజిట్స్, ప్రమాద బీమా, సుకన్య అకౌంట్, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పథకాల గురించి ప్రజలకు విస్తతంగా అవగాహన కల్పించాలన్నారు. పోస్టల్ శాఖ ద్వారా పట్టణ , గ్రామీణ ప్రజలకు లబ్ధి చేకూరేలా పి ఎల్ ఐ, ఆర్ పి ఎల్ ఐ ఇన్సూరెన్స్ పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. పోస్టల్ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరేలా చేపట్టిన నిబం ధనల సడలింపులను ప్రజలకు వివరించి ఈ పథకాలలో భాగస్వాములను చేయాలని చెప్పారు. ఎల్ ఎస్ జి పిఏ డి రాజా ప్రసన్నకుమార్, పోస్టల్ అసిస్టెంట్ జీవి సుబ్బారావు, ట్రెజరర్ ప్రశాంత్, తపాలా శాఖ సిబ్బంది హిమామ్, అశోక్, మురళి, బ్రహ్మయ్య, పోస్టల్ ఏజెంట్లు ఉన్నారు.

పోస్టల్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న రాజా ప్రసన్న కుమార్

అడవిరాజుపాలెంలో సమస్యలు తిష్ట..!

వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని అడవి రాజుపాలెంలో విద్యుత్ స్తంభాల లైట్లను పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా కొన్ని స్తంభాలకు లైట్లు మరమ్మత్తులు చేసి వదిలేశారు. కొత్త లైట్లు ఏర్పాటు చేయలేదు. అవి కొన్ని రోజులు వెలిగాయి. తర్వాత పూర్తిగా ఆగిపోయాయి. ఎస్‌సి కాలనీలో గత కొన్ని రోజుల నుంచి వర్షాల కారణంగా వీధిలైట్లు వెనక పోవడంతో రోడ్లపై విషపురుగులు తిరగడం వల్ల గ్రామస్తుల భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ ఉన్నా తాగునీరు సరఫరా సక్రమంగా లేదు. పదిరోజులకొకసారి నీటి విడుదల జరుగుతోంది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్తే, పంచాయతీలో నిధులు లేవని అందువలన చేయలేకపోతున్నామని చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శికి అనేకసార్లు అర్జీల రూపంలో సమస్యలు వివరించినా స్పందన లేదని, దీంతో ప్రజలు సమస్యలతో సతమ తమవుతున్నారని జనసేన నాయకులు సాయి అఖిలగుంట ఆమోస్ తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడవిరాజుపాలెంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

పనులు జరుగుతున్న దృశ్యం

రూ. 5 లక్షల సొంత నిధులతో

ఉత్తర కాలువపై కల్వర్టు నిర్మాణం

ఎంఎల్‌ఎ 'ఇంటూరి నిర్ణయంపై రైతుల హర్షం

ప్రజాశక్తి - లింగసముద్రం : ఇటీవల రాళ్లపాడు ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహిస్తున్న ఉత్తర కాలవను అధికారులు,రైతులు కలిసి పరిశీలించారు.కలిగిరి మండలం జిర్రావారిపాలెం వద్ద కాలువ నీటి ప్రవాహం తగ్గటానికి గల కారణాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిర్రావారిపాలెం రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు ఉత్తర కాలవపై చిన్న చిన్న పైపులతో కల్వర్టు నిర్మించుకున్నారు. ఆప్రాంతంలో కాలువలో పూడిక వలన నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడు తుందని అధికారులు శాసనసభ్యులు వారికి వివరించారు. వెంటనే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పందిస్తూ గ్రామ రైతులకు ఇబ్బంది లేకుండా కాలువ ద్వారా నీరు సక్రమంగా రాళ్లపాడు ప్రాజెక్టు చేరేందుకు తన సొంత నిధులు 5 లక్షల రూపాయలతో మట్టిపూడిక,పెద్ద పైపులతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేస్తానని మాట ఇచ్చారు.అధికారులు వెంటనే పనులు ప్రారంభించి గురువారం సాయంత్రం కల్లా పనులు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.. సమస్యను తెలుసుకున్న వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రాళ్లపాడు ఆయకట్టు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

28న ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ఈనెల 28న అనంతసాగరం మండల కేంద్రంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఒ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని పొట్లూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను విజిట్ చేసిన ఎంఇఒ గోవర్ధన్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. వర్క్ బుక్స్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా తీశారు.


అజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

'వేములపాటి'కి సన్మానం

ప్రజాశక్తి-కావలి

ఎపి టిడ్కో చైర్మన్‌గా పదవీ బాధ్యతలు తీసుకున్న వేములపాటి అజయ్ కుమార్‌ను కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ బుధవారం కలిసి ఘనంగా సత్కరించారు. జనసేన కాంఫ్లిక్ మేనేజ్‌మెంట్ హెడ్, ఆల్ ఇండియా మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్, ఎపి టిడ్కో చైర్మన్‌గా బుధవారం విజయవాడ టిడ్కో ఆఫీసు ఉదయం 10 గంటలకు ఛార్జ్ తీసుకున్న సందర్భంగా కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ జనసేన నాయకులు, వీరమహిళలతో కలిసి వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం, మెమొంటో ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీర మహిళలు కొప్పుల లక్ష్మి, లక్ష్మి, నాయకులు కో-ఆర్డినేటర్ సుధీర్, కావలి టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి, ఐటి కో-ఆర్డినేటర్, అల్లూరు మండల అధ్యక్షుడు కార్తీక్ శర్మ, మస్తాన్, సాదు శ్రీధర్, అగస్టిన్ విజయ్, చందు, మండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అజయ్ కుమార్ వేములపాటిని కావలి జనసైనికులు బుధవారం మర్యాదపూర్వకంగా విజయవాడ ఆఫీసులో కలిశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు తొకల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వరరావు, జాని, జిలానీ, షమ్మి, రమణయ్య, కొండయ్య, ఆకుల మహేష్, భాస్కర్, వినోద్, కళ్యాణ్, వీర మహిళలు జ్యోతి, భవాని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిరుపతిరావు

28న మహా విజ్ఞాపన దీక్ష

ప్రజాశక్తి-కావలి

విజయవాడలోని ధర్నా చౌక్ సెంటర్‌లో 28వ తేదీన అగ్రిగోల్డ్ బాధితుల మహా విజ్ఞాపన దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.తిరుపతిరావు పేర్కొన్నారు. స్థానిక వి. శివరామసుబ్బయ్య భవన్ (సిపిఎం కార్యాలయం)లో బుధవారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ చేసిన మోసాలకు లక్షలాది మంది కుటుంబాలు కష్టాలకు 10 ఏళ్లు నిండాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం బాధితుల నిమిత్తం రూ.906 కోట్లు ఇచ్చి, మమ అనిపించిందనివల్ల ఘోరంగా ఓడిపోయిందన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా పువ్వుల్లో పెట్టి ఇస్తామని, వారంలో రూ.20వేల లోపు డిపాజిట్ దారులకు ఆరు నెలలోపు అందరికి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని జగన్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత అగ్రిగోల్డ్ బాధితుల గోడు వినడం గాని, కనీసం అర్జీ తీసుకోవటంగాని గత ప్రభుత్వం చేయలేదన్నారు. ఈ స్థితిలో 10లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు సంబంధించిన సమస్యను ఆస్తులు అమ్మి, పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. ఈ సమస్యపై జీవిఎల ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షణ, కోర్టులో ఉన్న కేసు పరిష్కారానికి, ప్రమాదకరమైన పరిస్థితులలో ఉన్న బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమర్థవంతమైన అధికారులతో వెంటనే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అధికారం ఇరుగు పొరుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తే బాధితులు వారి ఇబ్బందులను కమిటీ దృష్టికి తీసుకువస్తారని తెలిపారు. కంపెనీ అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మేస్తుందని, మట్టి, కంపెనీలకు బినామీ ఆస్తులను కూడా అమ్ముకుంటున్నారన్నారు. అటాచ్‌మెంట్ చేసిన ఆస్తులను కోర్టులో అబ్సల్యూట్ చేయించి ప్రభుత్వం అధీనంలో ఉంచుకోవాలని, వేల ఎకరాలు ఉన్న రియల్ ఎస్టేట్ భూములను చిన్నచిన్న కమతాలుగా విభజించాలని, ఇంటి స్థలాలకు పనికి వచ్చే భూములను ప్లాట్లుగా వేసి, వేలం వేయడం ద్వారా బాధితులకు ఇచ్చే దానికంటే రెట్టింపు డబ్బులు ప్రభుత్వానికి మిగులుతాయని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. 28న విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల మహా విజ్ఞాపన దీక్షలకు జిల్లా నుండి బాధితులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.వి. ప్రసాద్ రావు, ఎస్.శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

'మీ సేవ'లందేనా..!

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రజాసేవలో ప్రధాన భూమిక పోషించిన మీసేవా కేంద్రాలు దయనీయంగా మారాయి. పలురకాల ధ్రువీకరణ పత్రాలు, బిల్లుల చెల్లింపులు వంటి మరెన్నో సేవలను ప్రజలు మీ సేవా కేంద్రాల ద్వారా పొందేవారు. గత ప్రభుత్వం వీటిని తొలిగించి సేవలను నిలిపివేసింది. రైతులు, విద్యార్థులు, యువత ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడం కరెంట్ బిల్లులు చెల్లింపులు వంటి పలు రకాల సేవలు పోదేందుకు మీసేవ కేంద్రాలు ఎంతో ఉపయోగపడ్డాయి. కేంద్రాలలో నిర్వాహకులు ఉదయం 8గంటలు నుండి రాత్రి 9గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించేవారు. నిత్యం వంద లాదిమంది ప్రజలు మీ సేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వ సేవలను పొందేవారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీసేవ కేంద్రాలను రద్దు చేసి గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాలని నిర్ణయం తీసుకుంది. సచివాలయం ద్వారా ఆన్‌లైన్ సేవలు అందించే ప్రక్రియలో జాప్యం జరిగింది. అనంతరం మీసేవ కేంద్రాలు కొనసాగుతూ వచ్చాయి. మీసేవ కేంద్రాల ద్వారా 1బి, అడంగల్ పంపిణీని ప్రభుత్వం నిలిపి వేసింది. వీటిని కూటమి ప్రభుత్వం మళ్లీ పునరిద్ధరిస్తుందా.. లేదా.. అనేది సందిగ్ధంగా మారింది. టిడిపి ప్రభుత్వ హయాంలో మండలంలో ఆరు మీ సేవ కేంద్రాలు ఉండగా ప్రజలు సద్వినియోగం చేసుకోగా అవి మూతపడ్డాయి. వీరు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటు సేవలందించే వారు.

రైతులకు కీలకం..

బ్యాంకుల్లో పంట రుణం తీసుకోవాలన్నా.. సరిదిద్దుకోవాలన్నా.. 1బి అడంగల్ రైతులకు ఎంతో కీలకం. సచివాలయాల్లో సర్వేయర్ సమస్య ఉంటే రైతులు అవస్థలు పడాల్సి వస్తుంది. అవసరమైన సేవలను గత ప్రభుత్వం మీ సేవ కేంద్రాల్లో నిలిపివేయడంతో రైతులు సచివాలయానికి వెళ్లేలా ప్రభుత్వం చేసింది. దాంతో మీసేవ కేంద్రాలు కనుమరుగయ్యే పరిస్థితులు ఉన్నాయి. రైతులకు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా అవసరమైన అడంగల్-1బి కాపీలే. ప్రతేడాది బ్యాంకుల్లో పంట రుణాలకు, రాయితీ విత్తనాల మంజూరు, భూముల రిజిస్ట్రేషన్ కు తప్పని సరి. ఇవి మీ సేవ కార్యకలాపాల్లో 90శాతం ఉన్నాయి. కీలకమైన ఆధార్, మీ భూమి పోర్టల్, బియ్యం కార్డు, ఓటర్ కార్డు, విద్యుత్ బిల్లులు, వంటి సేవలను గత ప్రభుత్వం సచివాలయాలకు మళ్లించింది. ప్రస్తుతం అడంగల్-1బి సేవలు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం మీ సేవా కేంద్రాలు పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సిపిఎం శాఖ మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు : 24వ డివిజన్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్, జాషువా నగర్, అంబేద్కర్ నగర్ సిపిఎం శాఖ మహాసభను శుక్రవారం నిర్వహించారు. సభలో కార్యదర్శిగా కోలగట్ల సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎక్కువగా 'ఉపాధి' పనులు చేయించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న డ్వామా పిడి బి.గంగాభవాని

అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో ఉపాధి హామీ కూలీలతో పనులు ఎక్కువగా చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డిడబ్ల్యుఎంఎ) పిడి బి.గంగాభవాని పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలు ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపటి నుండి అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రేపటినుండి 9800 మంది నియోజక వర్గంలో పనిచేయాలని తెలియజేశారు. 28వ తేదీ నుండి అనగా సోమవారం నుండి 18వేల మందితో పూర్తిస్థాయిలో ప్రతిరోజు పనిచేయాలని నిర్ధేశించామన్నారు. కూలీలు వేతనాల ఆధారంగా మెటీరియల్ కాంపోనెంట్ పనులను ఇస్తారని తెలిపారు. కాబట్టి అందరూ క్షేత్ర సహాయకులు ప్రతి పంచాయతీకి 100 నుండి 150 మంది లేబర్‌తో పనిచేయాలని తెలియజేశారు. ఇప్పటివరకు నియోజకవర్గానికి తొమ్మిది కోట్ల రూపాయలకు సిసిరోడ్లు, డ్రెయిన్లకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. జలశక్తి అభియాన్‌లో భాగంగా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత ఆస్తులు కల్పనలో భాగంగా సోక్ ఫిట్ (ఇంకుడు గుంతలు) నిర్మాణాలు చేపట్టాలని తెలియజేశారు. ఈ నిర్మాణాల ప్రతి మండలానికి 1000 చొప్పున జిల్లాకు 22,000 ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన భవనాలలో రూఫ్ టాప్ హార్ వెస్టింగ్ నిర్మాణాలను మండలానికి 20 చొప్పున ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే రైతుల పొలాలలో ఫోరం పాండ్స్ నిర్మాణాలు ఎక్కువ సిద్ధం చేసి పనులు చేపట్టాలన్నారు. వ్యక్తిగత ఆస్తులు కల్పనలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు మండలానికి 50 చొప్పున 300 షెడ్లు(పశువుల షెడ్లు) ఇది త్వరగా రైతులు పూర్తి చేస్తే బిల్లులు త్వరితగతిన మంజూరు చేస్తారని తెలియజేశారు. ఆత్మకూరు నియోజకవర్గం లోని అందరూ రైతులు ఉపాధి హామీ పథకంలోని పండ్ల తోటల పెంపకం ఎక్కువ మొత్తంలో సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ పథకం ద్వారా ప్రతి సన్న, చిన్న కారు రైతులకు మూడు సంవత్సరాలు పూర్తి సబ్సిడీతో ఎకరాకు రూ.1,46000 అందిస్తామన్నారు. కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా పశుగ్రాసం కింద ప్రతి రైతు పశువులకు మేత కోసం గడ్డి పెంపకం పెంచుకోవడానికి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు సెక్టార్ సహాయ సంచాలకులు ఎం.శంకర్ నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఉపాధి హామీ పథకంలో అన్ని విభాగాలలో ప్రతి పథకంలోనికి తీసుకోవడానికి సిబ్బంది అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా నిర్మించుకున్న వారికి బేస్మెంట్ లెవెల్ 50 రోజులు, రూఫ్ లెవెల్ 40 రోజులు మొత్తం 90 రోజులు పని రోజులకు ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులు త్వరగా చేయాలని నిర్దేశించిన ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ ఆత్మకూరు, అనంతసాగరం మండలాల ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పిడి నిర్దేశించిన అన్ని అంశాలను సూచనలను తప్పకుండా పాటిస్తూ పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఎపిఒ శిరీష, అన్ని మండలాల ఎపిఒలు, ఇసిలు, టిఎలు, బిఎఫ్‌టిలు, గ్రామ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణ స్థలాన్ని విడిపించాలని వినతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

మండలంలోని హసనాపురం గ్రామంలో సర్వేనెంబర్ 20లోని స్థలం గత ప్రభుత్వ హయాంలో కొంత పోరంబోకు స్థలాన్ని కబ్జారు రవీంద్ర రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించి, దానిలో దాబా హోటల్ నిర్మించి ఉన్నారు. ఆ ప్రభుత్వ స్థలాన్ని వేరొక ప్రయివేట్ మద్యం షాపు ఓనర్‌కు లీజుకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, దాని పక్కన ముస్లింల పవిత్ర దర్గా, బంగారమ్మ గుడి, పై భాగాన ముస్లిం సోదరుల నివాస గృహాలు కలవని, ఎన్నింటికి కలిపి ఒకే దారి ఆ దారిని కూడా ఆక్రమించి ఉన్నారని, కావున ఆ ప్రదేశంలో బ్రాంది షాపు పెట్టనీయకుండా తగు చర్యలు తీసుకోవాలని హసనాపురం గ్రామస్తులైన షేక్ సంసుద్దీన్, షేక్ ఖాదర్ బాషా, షేక్ నాయబ్, కె రమేష్, తదితరులు ఆదేశన పత్రం చేశారు.

తహశీల్దార్ సస్పెన్షన్

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంత సాగరం మండల తహశీల్దార్ కె.వీర వసంతరావును కలెక్టర్ ఆనంద్ బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన పొద లకూరు మండలంలో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో రెవెన్యూ సమస్యలపై అవినీతి ఆరోపణలు రావడంతో విచారణలో రుజువు కావడంతో సస్పెండ్ చేశారు.

రీసర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని హసనా పురం గ్రామంలో ఫేస్ వన్‌లో జరిగిన రీసర్వే పై బుధవారం గ్రామ సభ నిర్వహించారున. గ్రామ సభలో రైతుల సంబంధించిన సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దారు రామ కృష్ణ, మండల సర్వేయర్, ఆర్ఐ, విఆర్ఒ, విలేజ్ సర్వేయర్, డిఐ తదితరులు హాజరయ్యారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఐద్వా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకంలో భాగంగా రాష్ట్రంలో యువతులపై జరుగుతున్న దాడులు, అకృత్యాల నివారణపై ఐద్వా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐద్వామండల అధ్యక్షురాలు మూలి ప్రమీల మాట్లాడుతూ ఇటీవల కడప జిల్లా బద్వేల్‌లో ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థిని దస్తగిరమ్మను విఘ్నేశ్ అనే యువకుడు ప్రేమ పేరుతో మోసం చేసి అడవిలోకి తీసుకెళ్లి పెట్రోల్ పోసి నిప్పంటించడంతో తీవ్రంగా గాయపడి పోలీసుల సహకారంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మతి చెందింది. ఈ ఘటన ఎంతగానో కలిసి వేసింది. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని దుర్మార్గుడి దుశ్చర్యకు బలి కావడం విచారకరమన్నారు. ఇలాంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహమతుల్లా, సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్, ఐద్వా గ్రామ నాయకురాలు ఖాసింబీ, కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

రూ.40వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.40 వేలు నగదును అందజేశారు. ఈ కుటుంబాలను పరోక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.40వేలు దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి పేద కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ నుంచి దొరువును కాపాడాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆక్రమణదారుల నుండి దొరువును కాపాడాలని టిడిపి బిసిసెల్ నాయుకులు గంపల అనిల్‌కుమార్ కోరారు. బుధవారం మండలంలోని నరసాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్థులతో కలిసి డిప్యూటీ తహశీల్దార్ మురళికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గ్రామస్థులు వాడుకుంటున్న పార్వతమ్మ దొరువును గత ప్రభుత్వంలో రెవెన్యూ అధికారులు సహాయంతో దోరువును ఆక్రమించారని పలుమార్లు ఫిర్యాదు చేసిన ఏ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. 1.10 సెంట్లు ఉన్న దోరువు నేడు ఆక్రమణతో 35 సెంట్లు అయిందన్నారు. ముమ్మాటికీ రీసర్వేలో జరిగిన తప్పుగా ఆయన పేర్కొన్నారు. దొంగ పత్రాలు సృష్టించి లక్షలు విలువ చేసే భూమిని అక్రమించరని ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమదారుల చేరనుండి దొరువును కాపాడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బట్టేపాటి సురేష్ నాయుడు, సంగం మల్లికార్జున్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రానికి ఫెన్సింగ్ ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రానికి కావలి ఉషానర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ఉషా, సతీష్ రూ.30వేలు విలువచేసే ఫెన్సింగ్ మెస్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ ఆదరణకేంద్రం ప్రహరీ లేక మతిస్థిమితం లేని వారితో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న డాక్టర్ ఉషా, సతీష్ పెద్ద మనస్సుతో సహాయం చేశారని, ప్రతినెలా రూ.10వేలు విలువ చేసే బియ్యం గత సంవత్సర కాలంగా అంజేసి అనాథలకు కడుపునిండా భోజనం అందజేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

వరద బాధితులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఎంఎల్ఎకు ఆర్థికసాయాన్ని అందజేస్తున్న నాయకులు

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆరు లక్షల యాభైవేల రూపాయలను మండల నాయకులు కలసి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు చేతుల మీదగా వింజమూరు లోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వరద బాధితులను ఆదుకునేందుకు ఎంతో మానవత్వం చూపించి ముందుకు వచ్చిన వరికుంటపాడు మండల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కష్టాల్లో ఉన్నప్పుడు వారికి ధైర్యంగా నిబద్ధత ఉన్న నేతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. వారిబాటలో ఎంతోమంది తమవంతు సహాయంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, జెడ్‌ఫిటిసి రావెళ్ల నాగేంద్ర, తెలుగు యువత ముజే లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు పోక మహేష్, పేరం సుధాకర్ రెడ్డి, నాదేళ్ల రాజా, పొద మాధవ, పందిటి వెంకట నారాయణ, తెల్లగొర్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి రామ్మోహన్

'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక గ్రామ సచివాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.రామ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ పొలానికి వెళ్లి సాగులో ఉన్న పంటను పరిశీలించి తెగుళ్లు, పురుగులు ఉన్నాయో లేదా పరిశీలించి సమస్యను పరిష్కరించి, కొత్త సాంకేతికను అందిపుచ్చుకొని సమస్యకు పరిష్కారం తెలియజేస్తామన్నారు. అలాగే వ్యవసాయ శాఖ తరపున పొందే పథకాలు, నూతన ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అన్నదాత సుఖీభవగా పేరు మార్చారన్నారు. ప్రభుత్వం 90శాతం రాయితీతో డ్రిప్ పరికరాలను అందిస్తుందని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు పొగాకు నారుమడుల్లో నిల్చిన నీరును తొలగించి మందులు పిచికారి చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువగా లాభాలు పొందేందుకు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గురుజయంతి, సర్పంచ్ బీబీ జాన్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

25లోగా అపార్ రిజిస్ట్రేషన్ చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

అపార్ రిజిస్ట్రేషన్ నవంబర్ 25వ తేదీ లోపు పూర్తి చేయాలని ఎంఇఒ తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గాంధీ హాల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు అన్ని ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అపార్, యుడైస్ ప్లస్, స్కూల్ కాంప్లెక్స్ రీ ఆర్గనైజేషన్, డ్రాప్‌అవుట్స్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాలను ప్రతి ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఒకటి నుండి పది తరగతుల అపార్ రిజిస్ట్రేషన్ నవంబర్ 25 లోపు పూర్తి చేయాలని యు డైస్ ప్లస్‌లో డ్రాప్ అవుట్స్ విద్యార్థుల వివరాలను సరైన కారణంతో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

సాగు భూములు ఇప్పించాలని వినతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మాట్లాడుతున్న నాయకులు

మండల పరిధిలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ అధ్యక్షులు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ బషీర్ అహ్మద్ పిలుపులో భాగంగా పేట మండల తహశీల్దార్‌కు ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ స్టేట్ మీడియా ఇన్‌ఛార్జ్ మహమ్మద్ హసన్ బేగ్, జిల్లా ఇన్‌ఛార్జ్ సయ్యద్ షుకుర్ భూమి కోసం ఆధ్వర్యంలో అర్జీలు సమర్పించారు. మండలంలోని ముస్లింలు వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు, పాచి పనులు, భవన నిర్మాణ పనులు, ఉపాధి హామీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ముస్లిం మైనారిటీ మతస్తులైన సుమారు 300 కుటుంబాలకు సంబంధించిన ముస్లిం మహిళలు సాగు భూమి కోసం వినతి పత్రం అందజేశారు. వారందరూ తహశీల్దారును కలసి తాము కూలీలుగా జీవనం సాగిస్తున్న నిరుపేదలైన మాకు వ్యవసాయ అనుకూలమైన సాగు భూమిని ప్రభుత్వం తరపున ఇప్పించాలని, తద్వారా ఆర్థిక పరిపుష్టితో పాటు సామాజిక ఎదుగుదల తోడ్పడుటకు అవకాశం కల్పించాలని ఎఎస్‌పేట తహశీల్దార్‌ను కోరారు. ఈ విషయమై తహశీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుతం భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడం లేదని, ప్రభుత్వం అటువంటి కార్యక్రమం తీసుకున్న వెంటనే మీకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ముస్లిం సమాజం మెరుగైన జీవనం కొనసాగించడానికి సాగు భూమిని కేటాయించి గౌరవప్రదంగా జీవనం కొనసాగే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీ శ్రీ, మహీద్, రఫీ, మహబూబ్ బాషా, ముస్లిం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ పావని

ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి అనంతసాగరం

మండల కేంద్రంలో 28న రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించేందుకు ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని ఆత్మకూరు ఆర్‌డిఒ పావని అధికారులను ఆదేశించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక మండల అధికారులను సమావేశపరిచి తగుసూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకుంటాం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


కార్డన్ సెర్చ్‌లో డిఎస్‌పి వేణుగోపాల్

సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెంచడంతోపాటు అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడమే లక్ష్యం అని ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ అన్నారు. ఎస్‌పి ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని నెల్లూరు పాలెం టిడ్కో ఇళ్ల సముదాయంలో తెల్లవారుజాము నుంచి పోలీసులు ముమ్మర కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ గంగాధర్ రావు, సంగం సిఐ వేమారెడ్డి, ఆరుగురు ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు కానిస్టేబుల్ దాదాపు 100 మంది కార్డన్‌సెర్చ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు నేరాలను అరికట్టడంలో భాగంగా గంజాయి, డ్రగ్స్, దొంగతనాలు వీటిని నివారించడమే లక్ష్యంగా ఈ కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 12 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనుమానాస్పదంగా ఉన్న వారిని విచారించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాలు నివారణ, శాంతి భద్రతలు పరిరక్షణ అసాంఘిక కార్యకలాపాలు ఏరువేత లక్ష్యంగా టిడ్కో ఇళ్లను తనిఖీ చేస్తున్నట్లు ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ - నెల్లూరు డివిజన్
నిప్పో ఎదురుగా, చంద్రమౌళి నగర్, వనవిహార్ కాంప్లెక్స్, నెల్లూరు
ఫోన్ నెంబర్ : 0861-2327109

రి.నెంబర్ ప్రింటింగ్ & స్టేషనరీ/2024/574 తేదీ:22.10.2024

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ, నెల్లూరు డివిజన్ నందు (34) రకములు స్టేషనరీ ఐటమ్స్ (పుస్తకాలు) printing మరియు బైండింగ్ చేసి ఇచ్చుటకు సీల్డ్ టెండర్లు కోరడమైనది టెండర్లు తేది.28.10.2024 మధ్యాహ్నం 1.00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటల తెరవబడును. రిజిస్టర్లు నమున మరియు టెండరు ఫారం కొరకు ఆఫీస్ పనిచేయు వేళలలో సంప్రదించగలరు మిగిలిన యూనిట్లు తిరిగి తేది.04.11.2024 మరియు తేది 11.11.2024 తిరిగి టెండర్లు స్వీకరించబడును.

పి. శారద డివిజనల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ నెల్లూరు

In the Court of the Hon'ble III Addl. District Judge : Nellore
E.P.No. 988 / 2022
Arbitration Case No. 480 / 2021
M/s. Shriram City Union Finance Ltd.,
Branch Office at Gudur, Rep by its G.P.A. Holder A.Ramana Reddy
- Petitioner/Award Holder.
Vs
1) Sk Kouser Parveen
2) Malli Koteswara Rao
3) Sk Abdul Haneef
4) Policharla Venkata Subbaiah
5) Malli Sandhya Rani
...J.Drs / Respondents

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు 2వ జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే01-11-2024 దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొన వచ్చును.

SCHEDULE

SPSR Nellore District, Nellore Sub-District, Nellore Municipal Corporation, Nellore City, Ward No.21, Janda Street, Old D No.167 and 123, New D.No.215 old Assessment No.215/57254, new Assessment No.1031027859,Nellore Bit-I,CAS No.316,site an extent of 5 ankanams and 69 sq feet or 47.66 sq yards or 429 sq feet, in that 95 sq feet, sheet Roofed house with doors, door frames, windows, almarahs, electrical fittings,with HSC No:3313304012267, with all accessories, with all easementary rights, bounded on **East** : House Of Mohammad Sameer Ahmad, **West** : House Of Mohammad Iqbal Ahmad, **North** : Road, **South** : House of Mohammad Sameer Ahmad.

DHR Value of **Rs.20,00,000 /-**
Field Assistant Value of **Rs.17,00,000 /-**
Market Value of **Rs.8,52,890/-**

జానా సురేష్, ఎం.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, గూడూరు.

కోదండరామస్వామి గ్రామోత్సవం

ప్రజాశక్తి-కలిగిరి : పంచాయతీ కొత్తూరు గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా బుధవారం గ్రామంలో గ్రామోత్సవ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. గ్రామోత్సవ కార్యక్రమంలో భక్తులు స్వామివారికి పూజలు చేశారు. గ్రామోత్సవ కార్యక్రమంలో చిన్నారుల కోలాటం పలువురిని ఆకట్టుకుంది. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్నికమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. 24వ తేదీ స్వామివారి శిలాబింబాలకు పాలాభి షేకం, క్షీరాది వాసం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 25వ తేదీ విష్వేశ్వర పూజ తో పాటు తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులు నిర్వహిస్తారన్నారు, మూడు రోజులపాటు స్వామివారి సన్నిధిలో రకరకాల సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని భక్తులంతా పై కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు తెలిపారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-వింజమూరు:మండల పరిధిలోని గుండుమడగల మెయిన్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎం.మధుసూదన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అభివృద్ధి పథకం పనుల్లో భాగంగా నాడు నేడు డ్రాప్ అవుట్స్ మధ్యాహ్న భోజనం పథకం విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.చెంచల బాబు, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీకూలీల సంఖ్యను పెంచండి.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల కూలీల సంఖ్యను పెంచాలని ఎంపిడిఓ శ్రీహరి కోరారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న క్షేత్ర సహాయకులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో ఈ పథకం కింద పనులు జరగాలని, ముఖ్యంగా కాలువలలో పూడిక తీయాలని తద్వారా రైతులకు నీటిపారుదల సులభంగా జరగాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తాత్కాలిక మరమ్మతులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:మండలంలోని మినగల్లు కు వెళ్లే రోడ్డు మార్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతల మయం కావడంతో బుధవారం తాత్కా లిక మరమ్మతులు చేపట్టారు.ఈ క్రమంలో మినగల్లు గ్రామస్తులు ఎన్నిసార్లు తాత్కాలిక మరమ్మతులు చేసిన మళ్లీ యథావిధిగా గుంతలు పడుతున్నాయని ప్రయాణికులు ఇబ్బందులకు గురవడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఇకనైనా నాయకులు స్పందించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మినగల్లు రోడ్డు సమస్యను పరిష్కరించే దిశగా చూడాలన్నారు.

ప్రసన్నను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రివర్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ 7వ వార్డు కౌన్సిలర్ షేక్ షకీలా బేగం, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ప్రసన్నకుమార్ రెడ్డి నివాసంలో బుధవారం ఏడవ వార్డు కౌన్సిలర్ షకీలా బేగంతోపాటు అవార్డు ఇన్ఛార్జి, రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ అల్లా బక్ష్, స్థానిక వైసిపి నాయకులు ఇంతియాజ్ మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: సేంద్రియ ఎరువులతో నేల సారవంతమవుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి పే ర్కొన్నారు. బుధవారం మండలంలోని న రుకూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చుకోవాలంటే రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువు లు, పచ్చిరొట్ట ఎరువులు వాడాలని తెలిపారు. అంతేకాకుండా విత్తనశుద్ధితో నాణ్యమైన పంట దిగుబడి అవు తుందనిపేర్కొన్నారు. వరి సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలంటే రైతులు తప్పని సరిగా విత్తన శుద్ధి చేయాలని సూచించారు. రబీకి సమాయత్తమయ్యే రైతులు విత్తన శుద్ధి తప్పక చేసుకోవాలని సూచించారు. పచ్చి రొట్ట ఎరువుల వినియోగం గురించి, రసాయన ఎరువుల వాడకం , సేంద్రియ ఎరువుల వాడకం మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, ఎంపీటీసీ కొనతం ర ఘుబాబు, మాజీ ఎంపీటీసీ పాశం వెంకయ్య, అన్నం శ్రీ నివాసులు, రైతులు పాల్గొ న్నారు.

విడవలూరులో మాట్లాడుతున్న అధికారి

ప్రజాశక్తి -కొడవలూరు :మండలంలోని నార్త్ రాజుపాలెం పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వ్యవసాయ అధికారిణి సిహెచ్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ నాను యూరియా నానో డి ఏ పి గురించి రైతులకు వివరించారు. విత్తన శుద్ధి విత్తనాల కొనుగోలు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. వరిలో మొలక కట్టె పద్ధతులు, డెమో నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రాజశేఖర్ ,అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఏ .అనూష, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, డి.శ్రీ విజ్ఞాన, విఆర్ఓ మల్లికార్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు:మండల పరిధిలోని పెద్దపాలెం చలికల గ్రామాలలో బుధవారం వ్యవసాయ అధికారి పి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ నారుమడులు వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత వేసుకోవాలని రైతులకు సేవా కేంద్రాలలో బిపిటి 5204, కెఎన్ఎమ్ 1638 విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. రైతులు వర్షాలను చూసుకొని నారుమళ్ల మొదలు పెట్టాలని మరీ మరీ కోరారు.

అధికారులకు సన్మానం

ప్రజాశక్తి- కొడవలూరు

మండలంలో ఎంపీడీఓ పనిచేసే బదిలీపై మండలాలకు వెళ్లిన ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంకు కార్యదర్శులకు మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు ప్రజా ప్రతి నిధులకు ఎన్నో సేవలను అందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బదిలీపై మండలానికి వచ్చిన అధికారులకు స్వాగతం పలికి బదిలీపై వెళ్లిన అధికారులకు వీడ్కోలు చెప్పి మెమెంటో లు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొండ శ్రీనివాసులురెడ్డి నల్లవుల శ్రీనివాసులు మాణిక్యరావు, బొచ్చు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలో గురువారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నట్లు అధికారులు బుధవారం తెలిపారు. ఈ మేరకు ఇస్కపాలెం సచివాలయంలో ఉదయం 9నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతులు సరిహద్దుల ప్రతి సమస్యను, అంటే పొలం విస్తీర్ణం హెచ్చుతగ్గులు, పట్టాదారుల పేర్లు సరిచేయడం తదితర సమస్యలను ఈ సదస్సుల్లో పరిష్కరిస్తారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం మేరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు బిట్టులోని ఇసుకపాలెం, కోవరపాలెం, పాపిరెడ్డి పాలెం గ్రామ పంచాయతీల రైతులు తమ పొలాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసు కెళ్లి పరిష్కరించు కోవాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసు కోవాలని అధికారులు సూచించారు.

మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నవంబర్ 14వ తేదీ ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జి.విజయరామరాజు అన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఇఒలకు సమావేశం బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 14న ప్రతి విద్యార్థి సామర్థ్యము,ప్రగతి తదితర అంశాలపై వారి తల్లిదండ్రులతో చర్చించాలని తెలిపారు. ప్రతి నెలా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. పిల్లల హాజరుపై ప్రత్యేక దష్టి ని లపాలన్నారు. ప్రతి విద్యార్థికి అపార్ ఐడిని పూర్తి చేయాలని తెలిపారు. బడి బయట పిల్లలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కష్టి చేయాలన్నారు. ఆధార్ లేని పిల్లల కోసం ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నామని వాటిని ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయునిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి-కొడవలూరు

పంచాయతీలలో పారిశుధ్యం లోపించకుండా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దృష్టి సారించాలని ఎంపీడీఓ సుబ్బారావు చెప్పారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాలి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో పిఓపిఆర్డి సాయి ప్రసాద్, పిఆర్ఎఇ శ్రీనివాసులు, ఎంఇఒ వసంతకుమారి, వ్యవసాయ అధికారిణి, సిహెచ్ఎస్ లక్ష్మి వెటర్నరీ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు చెన్నపల్లిపాలెం విద్యార్థులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు మండలంలోని చెన్నపల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్నికయ్యారు. వివరాల మేరకు.. ఇటీవల నె ల్లూరు ఎ.సి.సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్, కరాటే, వాలీబాల్, క్రికెట్ జట్ల ఎంపికలు జరిగాయి. ఈ పోటీలకు చెన్నపల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సందీప్, ముఖేష్, శశాంక్, సాయి, లిల్లీ, వేణుగోపాల్ అత్యంత ప్రతిభను ప్రదర్శించడం జరిగింది. జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చూపిన ఈ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు త్వరలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో జరుగు రాష్ట్ర స్థా యి పోటీలలో పాల్గొంటారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రా ష్ట్ర స్థాయి పోటీలలో అత్యద్భుతంగా రాణించి, భవిష్యత్తు లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ పాఠశాల వి ద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.సాయి ప్రసాద్, పి.డి.వి.నాగరాజు, ఫిజిక్స్ ఉపాధ్యాయులు ఫణి కుమార్, కైలాసం రాజా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రానికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:మలిదేవి కాలువ పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ స్థలంలో అగ్నిమాపక కేంద్రానికి 30 సెంట్లు స్థలం కేటాయించడం జరిగింది. పట్టణంలో మలిదేవి కాలువ పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ను తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీహరి కలసి బుధవారం పరిశీలించారు. అగ్నిమాపక కేంద్ర నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. ఈ మేరకు బుచ్చిరెడ్డిపాలెంలోని మలిదేవి కాలువ పక్కన డంపింగ్ యార్డు ను పరిశీలించారు.ఈ డంపింగ్ యార్డు స్థలంలో అగ్నిమాపక శాఖ వారికి 30 సెంట్లు స్థలాన్ని కేటాయించామన్నారు. ఈ స్థలంలో అగ్నిమాపక శాఖ భవనాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాని వెల్లడించారు. అగ్నిమాపక శాఖ భవన నిర్మాణంలో భాగంగా ఇక్కడ ఉన్న చెత్తను తరలించేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ టెండర్లు పిలిచిందన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ఇంకా చెత్తను తొలగించకపోవడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇక్కడ ఉన్న చెత్తను వెంటనే తొలగించి అగ్నిమాపక శాఖ భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు.ఆయన వెంట రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులున్నారు.

గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

రీ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు:మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన రైతులు ఇటీవల రీసర్వేలో వచ్చిన భూమికి సంబంధించిన సమస్యలపై అన్ని గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నామని వీటిని ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. మండలంలోని పాటూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం రీ సర్వేకు సం బంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ గ్రామ సభకు వచ్చి రీ సర్వేకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని అర్జీ రూపంలో అందజేస్తే వాటికి సంబంధించి నిశిత పరిశీలన చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, సర్వేయర్ రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.